జులై 2024

నా ప్రియమైన సోదరీమనులార ,

మన అందరి ప్రియమైన గౌరవ మెట్రోపాలిటన్ గారు మరియు నా ప్రియమైన భర్త ప్రభువు నొద్దకు చెరి యిప్పటికి రెండు మాసములు కావస్తుంది. ఒక కుటుంబముగా మాకును, మన బిషప్‌లకును మరియు ప్రపంచ వ్యాప్తముగావున్న మన చర్చి అంతటికిని ఇది చాలా తీవ్ర విభ్రాంతిని కలిగించె ఊహించనటువంటి పరినామమైయున్నది. తన ఎడబాటును బట్టి మనమందరము కలసి 40 దినములు సంతాపము వ్యక్తం చేసాము మరియు తన జీవితములో అనేక సంవత్సరాలుగా అయన చెసిన నమ్మకమైన సేవను, తాను క్రీస్తును గూర్చి తెలియని వారికి తెలియజేసేందుకు పడిన ప్రయాసను, అవసరతలో వున్న వారికి సహాయం చేయడానికి మరియు చర్చిని నడిపించడానికి తాను చేసినంతటిని జ్ఞాపకం చేసుకోనుచూ కన్నీళ్లతో మన గౌరవ మెట్రోపాలిటన్ తండ్రి గారికి అంతిమ వీడ్కోలు పలికాము.

ఈ అంతిమ వీడ్కోలు యాత్రలో జరిగిన కొన్ని కార్యక్రమాలను లైవ్ ద్వారా గాని లేదా ప్రత్యక్షముగా గాని మీరు చూసి ఉన్నారని నేను భావిస్తూ ఉన్నాను. గౌరవ మెట్రోపాలిటన్ తండ్రి గారికి నివాళులు అర్పించడానికి చిన్నవారు, పెద్దవారు, ధనికులు, లేనివారు వేలాదిగా తరలి రావడము ఎంతో ఆశ్చర్యము. వీరందరిని గౌరవ మెట్రోపాలిటన్ గారు క్రీస్తు యొక్క ప్రేమ ప్రేమ మరియు సువార్తతో తాకియున్నారు. ఈ అంతిమయాత్ర సేవా కార్యక్రమంలో మా కుటుంబాన్ని ఆ పెద్ద స్క్రీన్ పైన మీరు చూచి ఉన్నారని అనుకుంటూ ఉన్నాను. అంత దుఃఖ కరమైనటువంటి సమయాన్ని మేము అలా ఎదుర్కోవడము అనేది అంత తేలిక కాదు కానీ దేవుడు మాకు అనుగ్రహించినటువంటి కృపను బట్టి బహిరంగంగా మా దుఃఖమును అధిగమించి మేము అక్కడ నిలబడగలిగాము. ఈ తీవ్రమైన దుఃఖకర సమయంలో మీరు మా కొరకు ప్రార్థించిన ప్రార్థనను బట్టి మీకు నా నిండు వందనాలు తెలియజేస్తూ ఉన్నాను మీరు చేసిన ఈ ప్రార్థనలే మమ్మును ఈ రీతిగా ముందుకి కొనసాగింపచేసాయి.

మన గౌరవ మెట్రోపాలిటన్ గారిని గూర్చిన 40 దినముల సంతాప దినములు ముగిసేవరకు నేనూ నా కుమార్తె సారా కుటుంబంతో కలిసి ఉన్నాను. మన చర్చని ముందుకు నడిపించుటకు నూతన మెట్రోపాలిటన్ ఎంపిక అయిన తర్వాత తిరిగి నేను నా గృహమునకు వచ్చి యున్నాను. నేను నా భర్త నిష్క్రమణ తర్వాత నేను శ్రద్ధ వహించి చేయవలసిన పనులు చాలా ఉన్నాయి. నా కుటుంబం యెడల, నా యెడల మీరు చూపిన ప్రేమను రాగాలకు మరియు చేసిన సహాయ సహకారాలకు నేను మీ అందరకు ఎంతో కృతజ్ఞురాలునై యున్నాను.
నేను నా ఇంటికి తిరిగి వచ్చినప్పటినుండి మన చర్చిలో మమ్ములను ప్రేమిస్తూ మా కోసం ప్రార్థిస్తున్నా సోదరీమణులందరి గురించి ఆలోచిస్తూ ఉన్నాను. బహుశ మీరు నేను నా భర్తను కోల్పోయిన తర్వాత నేను ఎలా మంచిగా ఉండగలుగుతాను అను దానిని గురించి మీరు ఆలోచిస్తూ ఎలాంటి ఆశ్చర్యానికి గురవుతున్నారో అనె దానిని ఊహిస్తూ ఉన్నాను.

ప్రియమైన సోదరీమణులారా ఈ లేఖనను మీకు నేను ఈ కష్టతరమైనటువంటి పరిస్థితులలో దేవుడు తన కృపను అనుగ్రహించి ఏ విధంగా నన్ను నడిపిస్తూ ఉన్నాడు అను దానిని తెలియజేయుట కొరకు రాస్తూ ఉన్నాను.

మలినమైన ఈ లోకంలో మనం జీవిస్తూ ఉంటుండగా ఈ జీవిత ప్రయాణంలో మనమందరము కూడా కష్టనష్టాలను అనుబవిస్తూ, కొన్నింటిని కోల్పోతూ ఈ జీవిత ప్రయాణంలో వెళ్లవలసి వస్తుంది. బహుశా ఈ రోజు నేను మీకు రాస్తున్న ఈ లెఖ ఏదో ఒక దినమున మీకు కొంత సహాయ పడగలదని నేను భావిస్తున్నాను.

**మా కుటుంబంలోని మనవల్లు మనవరాళ్లతో సహా మెము అందరము మెట్రోపాలిటస్‌ను గారిని చాలా మిస్ అవుతున్నాము** మేము తాను చేసే ప్రయాణాలకు ఎక్కువగా అలవాటు పడ్డాము కానీ తాను ఎన్ని ప్రయాణాలు చేసినా ఇంటికి తిరిగి వచ్చేవాడు. అయితే ఇప్పుడు ఆయనను మేము చూడాలి అంటే మేము పరలోకం వెళ్లేంతవరకు వేచి ఉండవలసిందే. నా గురించి ఆలోచిస్తే మెట్రోపాలిటన్ గారి నేను వివాహం చేసుకొని నేటికీ 12 దినముల తక్కువ 50 సంవత్సరాలు కావస్తుంది నేను ఈ రీతిగా అనుకుసే దానిని మా ఈ చివరి దినాలులో సైన ప్రభువుని సేవిస్తూ ఇరువరము కలిసి ఒక దగ్గర జీవించాలని ఎంతో కోరుకున్నాను. అయితే సమస్తమును నా ఆలోచనకు వ్యతిరేకంగా జరిగినది, ఆకస్మిక ప్రమాదం మరియు మరణం మెము చివరి సంభాషణ చేయడానికి లేదా ఈ భూమిపై ఒకరికొకరము వీడ్కోలు చెప్పుకోడానికి కూడా అనుమతించలేదు.

**నాకు అర్థం కాని విషయాలు చాలా ఉన్నాయి,** మరియు నాకు ఉన్న ప్రశ్నలన్నిటికీ సమాధానాన్ని పొందుకోవాలంటే నిత్యత్వం వరకు వేచి ఉండాల్సిన అవసరం ఉన్నది అప్పటి వరకు నేను మన ప్రభువు యొక్క సార్వభౌమాధికారాన్ని విశ్వసించాలని నిర్ణయించుకున్నాను ఎందుకనగా ఆయన సదా మనకు మంచి చేయవాడని, ప్రేమించు వాడని మరియు తాను ఎన్నడు ఏ తప్పు చేయనివాడని తన వాక్యం మనకు బోధిస్తున్నది.

**యేసు నా కన్నీళ్ల గురించి పట్టించుకుంటాడా**, యేసు నా కన్నీళ్లను , నేను అనుభవించే నష్టను, నేను అనుభవించే దుఃఖమును మరియు నేను అనుభవించే బాదలగురించి గురించి పట్టించుకుంటాడా? అవును తాను తప్పకుండా **పట్టించుకుంటాడు** ఈ భూమిపై తాను జీవించిన దినములలో ఈ రోజు నెను అనుబవించె ప్రతి వెదనను ఆయన రుచి చూశాడు కావున తాను తప్పక పట్టించుకుంటాడు అని దేవుని వాక్యం నాకు స్పష్టముగా హామీ ఇస్తూ తెలియజేయుచున్నది. అంతమాత్రమె కాక, సిలువ నోద్ద ఆయన నా దుఃఖాన్ని, బాధను మరియు వెదనను భరించాడు. నేను ఏడ్చినప్పుడు, నేను ఒంటరిదానిని అని అనిపించినప్పుడు మరియు నా భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నప్పుడు తాను నన్ను అర్థం చేసుకుంటాడు.

**ప్రస్తుతం నేను అనుభవిస్తున్న బాధను నా హృదయం ఎప్పుడు అధిగమించగలదు?** మన ఆత్మ (అన్ని భావోద్వేగాలతో) కోలుకోవడానికి మరియు నష్టపోయిన తర్వాత స్వస్థతను అనుభవించడానికి మనకు దుఃఖించటానికి సమయం అవసరమయ్యే విధంగా దేవుడు మనలను సృష్టించాడు. అనేక పరీక్షలను ఎదుర్కొన్న దావీదు తన స్వంత అనుభవం నుండి కీర్తన 23:3 లో ఈ విదముగా సాక్ష్యమిచ్చాడు, "నా ప్రాణమునకు ఆయన సేదదీర్చుచున్నాడు." ఈ రోజుల్లో నేను 23వ కీర్తన మరియు మరో రెండు కీర్తనల ద్వారా దినమునకు చాలా సార్లు ప్రార్థిస్తున్నాను మరియు అయన పైన నమ్మకం ఉంచుతున్న వాళ్ళందరికిని మరియు నాకును ఈ పునరుద్దీకరణ వాగ్దానము నెరవేరుస్తాడు అని సంపూర్ణ విశ్వాసము మరియు నమ్మకం నాకు ఉన్నది.

**నేను అన్ని పరిస్థితులలో ప్రభువును విశ్వసిస్తాను.** అందును బట్టియె నేను ప్రస్తుతం చెయవలసిన అన్నింటిని చెయగలుగుచున్నాను, లేకుంటే నేను నిష్ఫలంగా నిరాశలోనికి వెళ్లిపోయెదాన్ని మరియు ప్రతిరోజు నాతో నడిచి, నాకు అవసరమైన బలాన్ని ఇవ్వడానికి ఆయన విశ్వాసపాత్రుడు. రోజు కోసం నేను చేయవలసిన పనుల జాబితా గతంలో కంటే తక్కువగా ఉంది మరియు కొన్నిసార్లు నేను ఆగి విశ్రాంతి తీసుకోవాలి లేదా నా ముద్దుల మనవరాళ్లతో సమయం గడపవలసి ఉంటుంది.

**నేను దేవుని వాక్యంపై నమ్మకం ఉంచి దానిని అంటిపెట్టుకుని ఉండడం నాకు అత్యంత సహాయంను యిస్తుంది.** నా స్వంత జీవితంలోను మరియు పరిచర్యలోను అన్ని సమయాల్లో సవాలును మరియు మనము ఎదుర్కొనె అనేక పోరాటాల్లో మనము దీన్ని నేర్చుకోవాలి మరియు ఆచరించాలి. నా ప్రియమైన సహోదరి, మీరు మీ జీవితంలో ఒక పెద్ద పరీక్షను ఎదుర్కొనే ముందు ఇది నేర్చుకోవాలని నేను మిమ్మల్ని ప్రోత్సహిస్తున్నాను.
నేను విశ్వసిస్తున్న వాక్యాల్లో ఒక వాక్యము యేసు పలికిన వాగ్దానము : "నిన్ను ఏమాత్రమును విడువను, నిన్ను ఎన్నడును ఎడబాయను" (హెబ్రీయులు 13:5). ఇది భవిష్యత్తులో నాకు ఏమి జరుగుతుందో అనే భయాన్ని దూరం చేస్తుంది.

**నా పట్ల దేవుని ప్రేమ మరియు దయ గురించి నేను మీకు చెప్తాను.** నా భర్త ప్రభువు చెంత చేరిన నాటినుండి ఇప్పటివరకు, నా పరలోకపు తండ్రి నా హృదయాన్ని నింపాడు మరియు ఉన్నతమైన శాంతి సమాదానముతో నన్ను అవరించాడు నేను కన్నీళ్లు విడుస్తున్న గాని , ఈ సమాదానము నాకు రాత్రిపూట ప్రసాంతతో నిద్రపోయేలా చేస్తున్నది మరియు నా హృదయంలో నాకు భయం లేదు. నా పట్ల దేవుని శ్రద్ధ మరియు కనికరమును గురించి నాకు బాగుగా తెలుయును .
నా భర్త తన పిలుపుకు నమ్మకంగా ఉన్నందుకు, నశించిపోతున్న వారిని చేరుకోవడానికి తాను దృష్టిని ఉంచినందుకు మరియు ఈ భూమిపై తన జీవితంలో చివరి క్షణాల వరకు తాను దేవుని సేవించినందుకు **నేను దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను.** మనం ఇప్పుడు ఆయనను చూడగలిగితే, తాను మన రక్షకుని ముఖాముఖిగా కలుసుకున్నప్పుడు, తన అన్ని సంవత్సరాల శ్రమ, అంతులేని ప్రయాణం, పోరాటాలు మరియు పరీక్షలు అన్నీ విలువైనవని తాను మనకు చెబుతాడని నేను నమ్ముతున్నాను.

**మెట్రోపాలిటస్ గారు తరచుగా హెబ్రీయులు 12:1 నుండి మన చుట్టూ ఉన్న సాక్షుల గొప్ప మేఘం గురించి మాట్లాడేవారు.** తాను ఈ మేఘములో చేరాడని నేను ఊహిస్తున్నాను మరియు మనము అతని వున్నతమైన మాదిరిని అనుసరిస్తూ, అయన మనకు వదిలిపెట్టివెళ్లిన దర్సనంను మరియు దిశను ఒక చర్చిగా మనము నెరవేర్చాలని తాను ఆసక్తిగా చూస్తున్నాడు.

ప్రియమైన సహోదరి, మనము నిత్యత్వం కోరకు జీవించాలని కోరుకోన్నట్టులైతె అయన సత్య సువార్తను ఇంతకు ముందెన్నడూ వినని వారికి ప్రకటించుటకు మన జీవితాలను పెట్టుబడిగా పెట్టినట్లయితే, మన ప్రభువైన యేసునకు మరియు మన ఆత్మీయ తండ్రికి అత్యంత గౌరవాన్నీ మరియు ఆనందాన్ని అందించినవారము అవుతాము. మన మెట్రోపాలిటన్ మొరన్ మోర్ శామ్యూల్ థియోఫిలస్ గారిని మరియు మన బిషప్‌లు మరియు నాయకులు మన చర్చిని ముందుకు

నడిపిస్తున్నప్పుడు దేవుడు తన జ్ఞానంతో వారిని నడిపించాలని విశ్వాసంతో  ప్రార్థిద్దాం. సోదరీమణులుగా, మనం వారికి మరియు మన చర్చికి ఒక ఆశీర్వాదకరముగా మరియు ప్రోత్సాహకరముగా ఉందాము.

**నిరీక్షణతో జీవిద్దాము.**

నా ప్రియమైన సోదరి, ఈ లేఖలో నేను నా గత రెండు నెలల ప్రయాణాన్ని మీతో పంచుకున్నాను. పునరుత్థానం గురించిన వాగ్దానం ఒక రోజు మన దుఃఖాన్ని ఆనందంగా మారుస్తుంది. మనము మన మెట్రోపాలిటన్ గారితోను మరియు మనకంటె ముందుగా  వెళ్ళిన వారందరితో కలిసి ఉంటాము. ఈ సమయము  మన రక్షకుడైన ప్రభువు  సమక్షంలో యుగయుగాలు గడిపె సమయముగా వున్నది .

యేసులో నేను మిమ్ములందరిని   ప్రేమిస్తున్నాను మరియు నేను మీఅందరి  కోరకు  ప్రార్థిస్తున్నాను అని దయచేసి తెలుసుకోనుము .

క్రీస్తులో మీ సోదరి,

గిసెలా యోహన్నన్